కుప్పంలో నాలుగన్నర ఏళ్లలో మీ అభివృద్ధి ఏమి సారూ..

కుప్పం, జూలై 25 ప్రభాతవార్త

వైకాపా నాలుగున్నర ఏళ్ల పాలనలో కుప్పంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని తెదేపా మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కంగుంది సర్పంచ్ ధనశేఖర్, మండల యువత అధ్యక్షుడు సుబ్బు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎవి రవి, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్, మాజీ సర్పంచ్ లోకేష్‌లు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కుప్పంలో చంద్రబాబు అభివృద్ధి చేయలేదని అయ్యప్పమాల ధరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అబద్ధాలు చెప్పడం తగదన్నారు. నాలుగన్నర ఏళ్లలో వైకాపా నేతలు కుప్పంలో దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదని కుప్పం అభివృద్ధికి బహిరంగ చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. ప్రతిపక్ష నేత

చంద్రబాబు నాయుడు వేసిన రోడ్లలో తిరుగుతున్న వైకాపా నేతలకు బాబు చేసిన అభివృద్ధి కన్పించదా అని ప్రశ్నించారు. ఒక్క కంగుంది పంచాయతీలోనే 4కోట్లతో పాలారుపై వంతెన, చెక్‌డ్యాములు, అటవీ గ్రామాల్లో 10కోట్లతో రోడ్లు, కంగుంది దుర్గంకు 4కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. 8కోట్లతో 15కి.మీ.ల సిసి రోడ్లు వేశామన్నారు. అంబాపురం, రాములగుట్ట ప్రజలకు పట్టాలు ఇస్తామని మోసం చేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం గురించి మాట్లాడే అర్హత వైకాపా నేతలకు లేదని ఆయన భూకబ్జాలు నిరూపిస్తే తాము రాజకీయాలనుంచి

- తెదేపా మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్

తప్పుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో స్కూళ్లు, ఎన్టీఆర్ సుజల ట్యాంకులు, ఆరోగ్య కేంద్రాలు ఎవరు ఏర్పాటుచేశారని ప్రశ్నించారు. ప్రజలకోసం కష్టపడే వ్యక్తి చంద్రబాబు అని అందుకే ప్రజలే చందాలు వేసుకుని గెలిపిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి డబ్బులు పనిచేయవన్నారు. వైకాపా నేతలకు చిత్తశుద్ధి ఉంటే కంగుంది ఆలయాల భూములు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఆలయాలకు దీపాలు పెట్టే స్థితి సైతం లేదన్నారు. మంత్రి కార్యక్రమాలు జరుగుతున్న స్కూళ్లన్నీ చంద్రబాబు కట్టించినవేనన్నారు. సమావేశంలో వైస్ సర్పంచ్ తిరుపతి, నేతలు షరీఫ్, మునాఫ్, రాజేంద్ర, చిన్నతంబి, సంతోష్ పాల్గొన్నారు.

31 లోపు ఐటీఐకి దరఖాస్తు చేసుకోవాలి

విజయపురం, జూలై 25 ప్రభాతవార్త:

విజయపురం ప్రభుత్వ ఐటీఐ(పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద) 2023-24 సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకు ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారాలు డబ్లుడబ్లుడబ్లు.ఐటీఐ.ఏపీ.గవర్నమెంట్.ఇన్‌లో సమర్పించాలన్నారు. లేదా సర్టిఫికెట్లు నకలు కాపీలు ఫోటో తజ చేసి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో అందజేయాలని తెలిపారు. కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్స్, ఫిట్టర్, డ్రాప్స్‌మెన్ సివిల్, వెల్డర్ విభాగాలు ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 3న కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎటువంటి సమాచారం లేకపోయినా తప్పని సరిగా ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు కళాశాల సిబ్బంది 8639790174, 6303156450, 9494434236, 9177035120 సంప్రదించాలని తెలిపారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను సక్రమంగా వినియోగించుకోండి

కార్వేటినగరం, జూలై 25 ప్రభాతవార్త:

ప్రభుత్వం విద్యార్థులకు అందించే ప్రోత్సాహకాలను సక్రమంగా వినియోగించుకోవాలని ఎంఇఓ విజయ్‌కుమార్ అన్నారు. కార్వేటినగరం మండలం పాదిరికుప్పం హైస్కూల్లో మంగళవారం జరిగిన సిఆర్‌సి సమావేశంలో ఆయన ప్రసంగించారు. బహుళ తరగతి బోదనలో అనుసరించాల్సిన మెలుకువలు,విద్యారంగంలో వస్తున్న నూతనపోకడలు గూర్చి డైట్ వైస్ ప్రిన్సిపాల్ చెంగల్‌రాజు తెలిపారు. తరగతి గదులకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరై పేద విద్యార్థులకు సక్రమంగా బోదనలు అందించాలని ఎంఇఓ-2 మనోజ్‌కుమార్ కోరారు. సమావేశంలో సిఆర్‌సి హెచ్‌ఎం జె.గురుమూర్తి,సిఆర్‌సి జాయింట్ సెక్రటరి చంద్రశేఖర్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌డిఏ-సీడాప్ ఆధ్వర్యంలో స్కిల్ కాలేజ్ ప్రారంభం

-ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏడి.జ్యోతి వెల్లడి

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 25 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు,ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో తిరుపతి టిటిడిసి నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఏ),సీడాప్ ఆధ్వర్యంలో స్కిల్ కాలేజ్‌ను ప్రారంభిస్తున్నట్లు డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ స్కిల్ కాలేజ్ నందు 4 నెలల రీటైల్ సూపర్‌వైజర్ కోర్స్‌లో ఉచిత శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆమె తెలిపారు.శిక్షణ కాలంలో శిక్షణ తీసుకునే అభ్యర్థులకు ప్రభుత్వం ఉచితంగా భోజనం,వసతి సదుపాయాలతో పాటు,యూనిఫాం,స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు వంద శాతం ప్లేస్‌మెంట్ గ్యారెంటీ ఉంటుందన్నారు.ఈ స్కిల్ కాలేజ్ నందు శిక్షణ కోసం డిగ్రీ పూర్తి చేసుకున్నవారు,అలాగే 2021 సంవత్సరానికి ముందు ఇంటర్మీడియెట్ పూర్తి చేసి,వయసు 18-28 మధ్య ఉన్నవారు అర్హులన్నారు.స్కిల్ కాలేజ్ నందు శిక్షణ తీసుకోవానకునే యువతీ యువకులు బయోడేటా,విద్యార్హత సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు జిరాక్సు కాపీ,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో తిరుపతి టిటిడిసి శిక్షణా కేంద్రం లోని అధికారులను కలవాలని ఆమె తెలిపారు.మరిన్ని వివరాలకు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.సుదర్శన్ రాజు(ఫోన్ నెం:9390504626)ను సంప్రదించాలని ఆమె సూచించారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరిలో బంద్

నగరి, జూలై 25 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికై విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నగరిలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నగరి పట్టణ అధ్యక్షుడు బాషా ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూసివేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాలని, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించాలన్నారు. భవిష్యత్‌లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నగరి ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్, హరీష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయికృష్ణ, బాషా, తేజు, గుణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరేటమ్మ ఆర్చి నిర్మాణ పనులకు రూ.50 వేలు వితరణ

పుత్తూరురూరల్, జూలై 25 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని గ్రామదేవత ఆరేటమ్మ ఆర్చి నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుత్తూరు పట్టణానికి చెందిన డీఆర్ఏ గ్రూప్(రియల్ ఎస్టేట్) పురం దామోదరం, రాకేష్‌జైన్, టి.వి.అయ్యప్ప, వి.ఎం.గోపి ఆధ్వర్యంలో ఆర్చి నిర్మాణ పనుల కోసం రూ.50 వేలు ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దాతలకు పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

చేనేత క్లస్టర్ ద్వారా మరింత నైపుణ్యం పెంపొందిస్తాం

- సెర్ప్ జీవనోపాదుల అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్

పుత్తూరురూరల్, జూలై 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులు, కళాకారుల్లో మరింత నైపుణ్యం పెంపొందించేందుకు క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సెర్ప్ జీవనోపాధుల అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్ పేర్కొన్నారు. పుత్తూరు మండలం రామకృష్ణాపురంలో గ్రామ సచివాలయంలో మంగళవారం చేనేత కార్మికుల కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణవనం చేనేత క్లస్టర్ సముదాయం భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అక్కడే అధునాతన యంత్రాలు సమకూర్చి చేనేత నైపుణ్యాలను కళాకారులకు నేర్పించడం జరుగుతుందన్నారు.ఈ కేంద్రం ద్వారా తాము తయారు చేసిన చేనేత వస్త్రాలను విక్రయాలు చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు చేనేత కళాకారులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా చేనేత కార్మికులకు భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పీడీ ఏడీ జ్యోతి, అడిసనల్ పీడీ ప్రభావతి, వైసీపీ నాయకుడు దేవేందర్‌రెడ్డి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

దళితుల్లో విబేధాలు సృష్టిస్తున్నారు

బంగారుపాళ్యం, జూలై 25 ప్రభాతవార్త:

నలగాంపల్లి దళితవాడలో వైకాపా నాయకులు విబేధాలు సృష్టిస్తున్నారని టిడిపి దళిత వర్గీయులు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం నలగాంపల్లిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీకి కంచుకోటగా వుందన్నారు. టిడిపి పరిపాలనలో పేదలకు పట్టా గృహాలు, సిమెంటు రోడ్లతో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం వైకాపా నాయకులు దళితవాడలో విబేధాలు సృష్టించి ఘర్షణలు జరిగేలా ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన దాడుల్లో వైకాపా నాయకులు టిడిపి కార్యకర్తను తీవ్రంగా కొట్టి గాయపరిచారని చెప్పారు. ఇంత వరకు దళితవాడలో ఇలాంటి విబేధాలు లేకుండా వున్న మా మధ్య వైఎస్ఆర్‌సిపి వర్గీయులు విబేధాలు సృష్టించారన్నారు. ఈ సమావేశంలో దేశం దళిత నాయకులు స్వామిదాసు, విజయకుమార్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్ళిన ఎస్ఐకు సన్మానం

పాలసముద్రం, జూలై 25 ప్రభాతవార్త:

పాలసముద్రం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై పూతలపట్టు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బదిలీపై వెళ్ళిన బి.సురేష్‌ను మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పీ రవికుమార్, కార్వేటినగరం సర్కిల్ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ ఎస్ఐ సురేష్ విధి నిర్వహణలో బాధ్యతయుతంగా వుండి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను పాలసముద్రం మండలంలో శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం ఎస్ఐ షెక్షావలీ, కార్వేటినగరం ఎస్ఐ దస్తగిరి, పాలసముద్రం ఎస్ఐ ప్రసాద్ తదితరులు బదిలీపై వెళ్ళిన సురేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చక్రవర్తి, హెడ్‌కానిస్టేబుళ్ళు రమణ, జానకిరామన్, రమేష్, జడ్పీటిసీ అన్బుగలన్, సర్పంచ్‌లు అయ్యప్ప, లిల్లీ ఆనంద్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటరు వెరిఫికేషన్‌లో ఉపాధిహామీ సిబ్బంది

కుప్పం, జూలై 25 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటరు వెరిఫికేషన్‌లో ప్రభుత్వ జీతాలు పొందేవారు పాల్గొనడం దారుణమని రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి పేర్కొన్నారు. సోమవారం బూత్ నెం 56లో ఓటర్ల పరిశీలనలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజే ంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలకు విరుద్ధంగా పాల్గొనా ్నడన్నారు. ఈమేరకు అతనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

వైకాపాలో చేరనున్న దేశం నేతలు..?

శాంతిపురం, జూలై 25 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గ రాజకీయాలను శాసించే శాంతిపురం మండలంలో ప్రతిపక్ష తెదేపా నుంచి వైకాపాలోకి వలసలు మొదలైనట్లు సమాచారం. ప్రధానంగా మంచి పేరున్న ఓ బిసి నేత, మరో బిసి నేత పార్టీ మారనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. విషయం తెలుసుకున్న ప్రతిపక్ష పార్టీ నేతలు ఆ నేతల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని బుజ్జగించారని సమాచారం. తమ వ్యక్తిగత కారణాలతోనే పార్టీ మారుతున్నట్లు ఓ నేత తెలపగా,మరో నేత పార్టీలో తగిన గుర్తింపు లేదని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఇద్దరు నేతలతో పాటు మరో ఇరవై మంది వైకాపాలో చేరతారని సమాచారం.

జాయింట్ కలెక్టర్‌చే మార్కెట్ యార్డుకై స్థల పరిశీలన

వి.కోట, జూలై 25 ప్రభాతవార్త

వి.కోట మండలం కొంగాటం పంచాయతీ శివుని కుప్పంలో సర్వే నెం 365లో ఉన్న భూమిలో మార్కెట్ యార్డు నిర్మాణంకు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ శివయ్య, తహశీల్దార్ చిట్టిబాబు, ఎఎంసి చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కొంగాటం సర్పంచ్ అనిత జయరాంరెడ్డి పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

మామపై అల్లుడు దాడి

బాలాయపల్లి, జులై 25, ప్రభాతవార్త:

మండలంలోని గొల్లగుంట గ్రామానికి చెందిన కె.కృష్ణయ్యపై అల్లుడు చలమయ్య పాత కక్షలతో ఇనుపరాడ్డుతో దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. మామా అల్లుళ్ల మధ్య గత కొంతకాలంగా పాత కక్షలు నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో కృష్ణయ్యను ఇల్లుడు చలమయ్య ఇనుపరాడ్డుతో తలపై కొట్టి గాయపరిచాడు. గాయపడిన కృష్ణయ్యను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్

వెంకటగిరి, జులై 25, ప్రభాతవార్త:

విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా విద్యాసంస్థలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు. అధికారంలోకి రాక ముందు సీఎం జగన్మోహన్‌రెడ్డి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద, ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో టీడీపీ ప్రభుత్వం ఉచితంగా మెటీరియల్స్ ఇచ్చేవారని, కానీ ఈ విద్యాసంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూత పడ్డాయని, 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. విశ్వ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ప్రతినిధి హేమంత్ చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి సుకుమార్, నియోజకవర్గ అధ్యక్షులు శివతేజయాదవ్, టీఎన్ఎస్ఎఫ్ టౌన్ కమిటీ అధ్యక్షుడు ఫకీరుగారి నాని తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు

- జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

తడ, జూలై 25 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె తడ గ్రామ పంచాయతీ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల గురించి ఆమె వివరించారు. తడ మండల అభివృద్ధికి కూడా జిల్లా పరిషత్ నిధుల నుంచి వీలైన సహాయం చేశామని, ఇంకా చేస్తామని చెప్పారు. రోడ్ల నిర్మాణానికి, మురుగునీటి కాలువల కోసం కూడా తడ మండలానికి నిధులిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి ముందు మండల పరిషత్ అధ్యక్షుడు కొళవి రఘురెడ్డి ఆధ్వర్యంలో అరుణ మ్మకు సాదర స్వాగతం పలికారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిపి రఘురెడ్డితో పాటు ఎంపిడిఓ అమోస్‌బాబు, జడ్పిటిసి కె.ఇందుమతి, తడ సర్పంచ్ కె.ఆర్యుగం, ఎంపిటిసి తేజముని, మండలవైస్ ఎంపిపిలు కె.వెంకటేష్, పి.రమేష్, పలువురు వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వేనాడు దీవిలో జగనన్న సురక్ష

తడ మండలం వేనాడు దీవిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ అమోస్‌బాబు, ఎంపిపి కె.రఘురెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంగళవారం తడ, వేనాడులలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలతో తడ మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఈ ప్రభుత్వ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

సిద్ధవరం మాజీ సోసైటి చైర్మెన్ మృతి

కోట,జులై 25 ప్రభాతవార్త కోట మండలం సిద్ధవరం సోసైటి మాజీ చైర్మెన్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి (70) మంగళవారం కర్లపూడిలోని తన స్వగృహంలో మృతి చెందారు. శ్రీనివాసులు రెడ్డి గతంలో సిద్ధవరం సోసైటి చైర్మెన్‌గా పని చేశారు.ఈయన కర్లపూడి మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి సోదరుడు.శ్రీనివాసులురెడ్డి. ఈయన మృతికి మండల వైకాపా కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్ రెడ్డి, తిరువతి పార్లమెంట మైనార్టీ సెల్ నాయకులుషేక్.మోబిన్ భాషలు నివాళిర్పించారు. అనంతరం వైకాపా సినియర్ నాయకులు సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి ని పరామర్శించారు.

అర్హులే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాం

- ఎమ్మెల్యే సంజీవయ్య

దొరవారిసత్రం, జూలై 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం దొరవారిసత్రం మండలం వేణుంబాక పంచాయతీ పరిధిలోని సిద్ధీపురం ఎస్టీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎస్టీ కాలనీలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు రాని వారు ఎవరైనా ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి రమేష్, సురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రహదారులే డంపింగ్ యార్డులు

కోట, జులై 25 ప్రభాతవార్త

కోట మండలంలోని చెందోడు, కోట, పంచాయతీల్లో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డులకు తరలించకుండా దహదారుల పక్కన పడేయడంతో పాదచారులు, ముక్క మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. విద్యానగర్ పెట్రల్ బంకు, గ్రామ శివారులో పడేస్తున్న చెత్త, చికెన్, వ్యర్థాలను తినేందుకు గ్రామంలోనే పందులు, కుక్కలు, పశువులు, గుమిగూడుతున్నాయి.ఆ పరిశిభ్ర వాతావరణంలో దోమలు విజృంభించి వ్యాధుల వ్యాప్తి పెరిగే అవకాశముందని స్థానికులు వాపోతున్నారు. శునకాల స్వైరవిహారంతో పలువురు ద్విచక్ర వాహదారులు ఇటివల ప్రమాదాలకు గురయ్యారు.ఆయా పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకునిరోడ్డుపక్కనవ్యర్థాలనువేయకుండాచర్యలుతీసుకొవాలనిఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పురందేశ్వరికి సత్కారం

వాకాడు, జులై 25, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని మంగళవారం గూడూరు బిజేపి నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. పురుషోత్తం రెడ్డి వెంట స్థానిక నేతలు ఉన్నారు.

నెల్లిపూడిలో జగనన్న సురక్ష

వాకాడు, జులై 25, ప్రభాతవార్త

వాకాడు మండలం నెల్లిపూడి సచివాలయ పరిధిలోని మంగళ వారం ఎంపిడిఓ గోపినాథ్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్ర మం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన వాకాడుసొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడు తూ సంక్షేమ పథకాల్లో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారాపేదల చెంతకే 11 రకాల సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రైతు రామకృష్ణ, సర్పంచి పోలమ్మ, సర్పంచ్ విజయ్ రెడ్డి, నాయకులు బందిలి వెంకటయ్య, వెంకటరమణయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యతోనే ఉన్నత సమాజం

కొమ్మనేటూరు జగనన్న సురక్షలో ఆర్డిఓ కిరణ్ కుమార్

గూడూరు, జులై 25, ప్రభాతవార్త

పేదలకు విద్యావకాశాలు మెరుగుపరచాలన్న లక్ష్యం తోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమూల మా ర్పులు తీసుకొచ్చారని విద్యతోనే ఉన్నత విలువలతో కూడిన జీవితాన్ని గడపవచ్చని ఆర్డిఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు మండలం కొమ్మనేటూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాల ద్వారా ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రగతి ఫలాలు అందిన రోజే నిర్దేశిత లక్ష్యాలు నెరవేరుతాయని అభిప్రాయపడ్డారు. విలువలు గల విద్యతోనేఉన్నత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. జగనన్న సురక్ష కార్యక్